
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 300 | గురువారం 28 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి
# ఫ్యామిలీ కార్డు



- "కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి
- ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి
- ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు
- అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సమీక్షలో నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. "కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు.

## నేత్రదానం ద్వారా మరొకరికి కొత్త జీవితం"

ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రిలో నేత్రదాన కేంద్రాన్ని ప్రారంభించిన టిటిడి ఈఓ జె. శ్యామలారావు



10,350 మెట్రిక్ టన్నుల యూరియా

## నేడు గంగవరం పోర్టులో దిగుమతి



- యూరియా సరఫరాపై కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- జిల్లాలకు యుద్ధప్రాతిపదికన పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావుకు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

## ఫ్రీ బస్సు పేరిట ఘరానా మోసం



- చంద్రబాబుపై వైఎస్ జగన్ ఆగ్రహం
- 'చంద్రబాబు మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు
- మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్నహామీని కూడా మీరు మహిళలకు చెప్పినట్టుగా అమలు చేయడం లేదు
- ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలతో మహిళలందర్నీ నమ్మించారు.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు చేస్తున్న మోసాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్నహామీని కూడా మీరు మహిళలకు చెప్పినట్టుగా అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. 'చంద్రబాబు మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్నహామీని కూడా మీరు మహిళలకు చెప్పినట్టుగా అమలు చేయడం లేదు. ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలతో మహిళలందర్నీ నమ్మించారు. అధికారంలోకి వస్తే.. జూన్ నుంచే హామీలు అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచి, 14 నెలలపాటు ఆ ఊసే ఎత్తలేదు. తీరా ఇప్పుడు అతిచిన్న హామీ అయిన ఉచిత బస్సు ప్రయాణంకూడా, అన్ని బస్సుల్లో కాదు, కొన్ని బస్సుల్లోనే ఉచితం అంటున్నారు. ఆ కొన్ని బస్సుల్లో కూడా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. రాష్ట్రం అంతా కాదు, కొన్ని చోట్లకే అంటున్నారు. ఆర్టీసీలో 16 కేటగిరీ బస్సులు ఉంటే అందులో కేవలం 5 రకాల బస్సుల్లోనే, మొత్తంగా 11,256 - మిగతా3లో

## దివ్యాంగుల పెన్షన్లు తొలగించం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
### పెన్షన్లపై వైసీపీది అనవసర రాద్ధాంతం
### ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కూడా భూమి పూజ



**అంకుశం ప్రతినిధి పెనుకొండ/ఆగస్ట్ 28**

రాష్ట్రంలో అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. పెనుకొండ నియోజక వర్గంలోని రొద్దం మండలం పెదమంతూరు పంచాయతీ పి.రొప్పాల గ్రామంలో రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశారు.

**అర్హుల పెన్షన్లు తొలగించడం లేదు...**

అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలేదని మంత్రి సవిత తెలిపారు.ప్రతి పంచాయతీలోనూ ఎన్టీఆర్ విగ్రహం : నియోజక వర్గంలో ఉన్న ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ అన్న ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగానే అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, నియోజక వర్గంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. రూ.2 కోట్లతో పీహెచ్సీ భవనాన్ని నిర్మించబోతున్నామన్నారు. తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నామని, - మిగతా2లో

# ఫ్రీ బస్సు పేరిట ఘరానా మోసం



-మొదటిపేజీ తరువాయి


బస్సులు ఉంటే అందులో కేవలం 6,700 బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేశారు. ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు పెట్టారు. 1,560 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటే, అందులో 950 నాన్ స్టాప్ బస్సులకు ఈ పథకం వర్తించదంటూ ఏకంగా బోర్డులు పెడుతున్నారు. ఇది అక్కచెల్లెమ్మలకు చేసిన మోసం కాదా? దగా కాదా? చంద్రబాబు ఇంతమోసం చేసికూడా మీరు చేస్తున్న ప్రచారాలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. బస్సు ఎక్కితే చాలు మహిళలంతా లక్షాధికారులు అయిపోయినట్టుగా మీరు అంటున్న మాటలు విని మహిళలంతా నివ్వెరపోతున్నారు. 2014-19 మధ్య డ్వాక్రా రుణాల మాఫీ పేరిట మాయచేసి, చివరికి వడ్డీసైతం ఎగరగొట్టి, తర్వాత మీరు వెన్నుపోటు పొడిచిన ఆ రోజులను కూడా మహిళలంతా మరోసారి చర్చించుకుంటున్నారు. మా ఐదేళ్లకాలంలో మేం చేసిన మంచినీ గుర్తు చేసుకుంటున్నారు. మా ప్రభుత్వ హయాంలో దేశంలో తొలిసారిగా మేం ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకాన్ని తొలిఏడాది ఎగ్గొట్టారు. ఒక్కో ఏడాది ఒక్కో పిల్లాడికి రెండేళ్లకు గాను రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.13 వేలే ఇచ్చారు. చాలా మంది పిల్లలకు అది కూడా అందలేదు. మొత్తం 87 లక్షల మంది పిల్లలకు ఇవ్వాల్సి ఉంటే, 30 లక్షల మంది పిల్లలకు కోతపెట్టారు. మహిళల స్వయం సాధికారత కోసం, వారి కాళ్లమీద వారు నిలబడేలా మేం హామీ ఇచ్చిన విధంగా ఆసరా కింద రూ.25,571 కోట్లు వారి చేతికే అందించాం. సున్నావడ్డీ కింద మరో రూ.5వేల కోట్లు అదనంగా ఇచ్చాం. చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. మహిళల స్వయం ఉపాధికోసం చేయూత కింద ప్రతిఏటా ఆ అక్కచెల్లెమ్మలకు రూ.18,750ల చొప్పున 33,14,901 మందికి రూ.19,189.59 కోట్లు నేరుగా వారి చేతికే ఇచ్చి, అమూల్, పీ అండ్ జీ, హిందుస్థాన్‌లీవర్, మహీంద్రా, ఐటీసీ లాంటి ప్రఖ్యాత సంస్థలను బ్యాంకులతో అనుసంధానం చేస్తూ, వారి కాళ్లమీద వాళ్లు నిలబడేలా ప్రోత్సహిస్తూ, బ్రహ్మాండంగా అమలు చేశాం. ఎప్పుడూలేని విధంగా కాపు నేస్తం కింద 4,62,878 మంది కాపు అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2,029 కోట్లు, మేనిఫెస్టోలో మేం పెట్టకపోయినా, అగ్రకులాల్లోని పేదలైన అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఈబీసీ నేస్తం కింద మరో 4,95,269 మందికి రూ.1,876 కోట్లు ఇచ్చాం. 1.05 కోట్ల మంది మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేసి, డ్వాక్రా రుణాలపై వారు కట్టాల్సిన వడ్డీని మా ప్రభుత్వమే భరిస్తూ రూ.4,969 కోట్లు చెల్లించాం. 31 లక్షలకు పైగా ఇళ్లపట్టాలు అక్కచెల్లెమ్మలకే ఇస్తూ వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేశాం. ఇందులో ఏకంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. మహిళా సాధికారతలో మా పరిపాలనా కాలం ఒక స్వర్ణయుగం, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం, మా చిత్త శుద్ధికి నిదర్శనం.

చంద్రబాబు మీరు కొనసాగుతున్న ఈ పథకాలన్నింటినీ మీరు నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి, మహిళలను మళ్లీ పేదరికంలోకి నెట్టి, లక్షలాది కుటుంబాలను దెబ్బతీశారు. చేయకూడని ద్రోహం చేస్తూ, పైగా ఇచ్చిన అరకొర బస్సుల్లో ప్రయాణిస్తే లక్షాధికారులు అయిపోతారంటూ మోసపుచ్చే మాటలు మాట్లాడుతున్నారు. మీరు చేస్తున్నది మోసం కాదా? దగా కాదా? అంతేకాదు మీరు ఏడాదికి ఇస్తానన్న 3 ఉచిత సిలిండర్ల పథకం కూడా ఈ మాదిరిగానే అఘోరించింది. గత ఏడాది మూడు సిలిండర్లకుగాను మీరు ఇచ్చింది ఒక్కటే. రాష్ట్రంలో 1.59 కోట్ల కనెక్షన్లు ఉంటే, ఏడాదికి మూడు సిలిండర్లకుగాను రూ.4,100 కోట్లు అవసరం. మొదటి ఏడాది ఇచ్చింది ఒక్క సిలిండర్. అదికూడా అందరికీ ఇవ్వలేదు. ఖర్చు చేసింది కూడా కేవలం రూ.764 కోట్లు. మిగిలిన 2 సిలిండర్లు ఎగ్గొట్టారు. ఇప్పుడు రెండో ఏడాది కూడా అంతే. మూడు సిలిండర్లకోసం రూ.4,100 కోట్లకుగాను ఇప్పటికి ఇచ్చింది కేవలం రూ.747 కోట్లే. ఇది మోసం కాదా? దగా కాదా? అందుకే బాబు ష్యూరిటీ%ా% మోసం గ్యారంటీ!

# పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

- జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్.
- పెండింగ్ అప్లికేషన్లను త్వరతిగతిన పరిష్కరించండి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు, 28 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.

పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జె. నాగరాజ , జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఏం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కల్యుషనివారణ అధికారి, డిపివి సమత, ఉద్యాన శాఖ డిడి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడారికి కీలక పదవి
# తెలుగు తమ్ముళ్ల ఫైర్

**విశాఖపట్టణం :** అడారి ఆనంద్ కుమార్.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు. కాషాయ కండువా కప్పుకున్న ఆరు నెలల్లోనే? అది కూడా ఎలాంటి సంఘ్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడం కమలదళంలో కొత్త ట్రెండ్. ఇప్పుడీ పరిణామం బీజేపీ కంటే టీడీపీ వర్గాల్లోనే ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. కారణం, రాజకీయంగా చెక్ పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను లాబీయింగ్ ద్వారా తిప్పికొట్టడంలో ఆనంద్ సక్సెస్ అవ్వడమేనంటున్నారు. టీడీపీతో ఆడారి ఫ్యామిలీది మూడున్నర దశాబ్దాల అనుబంధం. ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు విజయ విశాఖ కో ఆపరేటివ్ డెయిరీ చుట్టూ తిరుగుతుంటాయి. ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసేది టీడీపీ హైకమాండ్ అయినా తెరవెనుక వ్యూహాలను అమలు చేసి పార్టీకి విజయాలను అందించడంలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ అడారి తులసీరావుది కింగ్ మేకర్ ఇమేజ్. మాడుగుల, చోడవరం, పెందుర్తి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో రైతులు, పాల డెయిరీ సంఘాలతో ఉన్న నెట్ వర్క్ కారణంగా? అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఆయన లాబీయింగ్ చేసేవారనేది టీడీపీ వర్గాల టాక్. ఈ కారణంతోనే డెయిరీ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల మీద 2004 ? 2009 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిర్వహించింది.అయితే, ఆ నివేదికలు., యా జమాన్యంపై తీసుకున్న చర్యలు బహిర్గతం కాకపోగా అసలు చర్చల్లోకి రావడం మానేసి చాలా కాలం అయింది. ఈ పరిస్థితుల్లో.. 2019ముందు తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ పాలిటిక్స్ ప్రారంభించారు తులసీరావు కుమారుడు అడారి ఆనంద్ కుమార్. తండ్రి కేవలం తెర వెనక రాజకీయం చేయగా.. ఆనంద్ మాత్రం ఆన్ స్క్రీన్ ఎంటరైపోయారు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ సీట్లో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారాయన. రాజకీయ కుటుంబం, సామాజిక, ఆర్థికంగా పటిష్టంగా ఉండటంతో ఆనంద్‌పై ఆఖరి నిముషంలో అభ్యర్థిని మార్చి కొత్త స్కెచ్ వేసి సక్సెస్ అయింది వైసీపీ. అనూహ్యంగా గవర సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సత్యవతి అభ్యర్థిగా నిలిపిన ఫ్యాన్ పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలనగా వున్న విజయ విశాఖ డెయిరీపై పాలకవర్గం మీద దృష్టి సారించిందనే ప్రచారం జరిగింది.ఆ ప్రచారం నడుమే.. ఎవ్వరూ ఊహించని విధంగా.. వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు ఆనంద్. తండ్రి టీడీపీకి స్టాండ్ అయితే కుమారుడు వైసీపీలో యాక్టివ్ పాలిటిక్స్ మొదలెట్టారు. గ్రేటర్ విశాఖపై పట్టు బిగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ.. 2024 ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకర్గంపై ఫోకస్ పెట్టింది. ఆ క్రమంలో టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గణబాబుపై పోటీ చేసిన ఆనంద్.. బలమైన అభ్యర్థిగా ప్రొజెక్ట్ అవ్వడంతో ఫలితాలు వచ్చే వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ, కూటమి వేవ్, వైసీపీ అంతర్గత రాజకీయాలు కారణంగా ఆనంద్ ఓడిపోయినట్టు చెప్పుకుంటారు. దీంతో ఆయన యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరం అవుతారని, వ్యాపారాలపైనే దృష్టి సారిస్తారనే ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే కొన్ని నెలలు కామ్‌గా ఉన్నారు అడారి. అదే సమయంలోలో కూటమి పార్టీలు కీలక ఆరోపణలను తెరపైకి తెచ్చాయివిశాఖ డెయిరీ నిధులు గోల్ మాల్ అయ్యాయని, కుటుంబ పాలన కారణంగా నష్టం జరుగుతోందని, పాడి రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందని ఆరోపించింది టీడీపీ. డెయిరీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కలిపేసుకుందంటూ జనసేన మరో విషయాన్ని బయటపెట్టింది. ఈ పరిణామాలన్నిటి మధ్య? విచారణ కోసం శాసనసభ లో పట్టుబట్టింది టీడీపీ. దీంతో విచారణకు హౌస్ కమిటీని నియమించారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన జరిపి.. అసలు వచ్చిన ఫిర్యాదుల కంటే ఎక్కువ, ఇంకా తీవ్రమైన అవకతవకలు జరిగినట్టు అభిప్రాయపడింది. లెక్కలు తీసేందుకు సాంకేతిక సహకారం కూడా అవసరమని భావించింది. దీంతో విశాఖ డెయిరీలో అడారి ఫ్యామిలీ హవా ముగిసినట్టేనన్న ప్రచారం మొదలైంది. కీలకమైన డైరెక్టర్లు టీడీపీలోకి జంప్ అయిపోవడంతో డెయిరీ పాలిటిక్స్ ఆసక్తికరంగా

## 10,350 మెట్రిక్ టన్నుల యూరియా నేడు గంగవరం పోర్టులో దిగుమతి

**అమరావతి :** రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోక శుభవార్త తెలిపారు. యూరియా సరఫరా విషయంపై కేంద్ర వ్యవసాయ ఎరువుల రసాయనిక మంత్రితో మాట్లాడటంతో నేడు రాష్ట్రానికి 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గంగవరం పోర్టునకు చేరుకుంటున్నదని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు సత్వరమే సానుకూలంగా స్పందించి రాబోయే సెప్టెంబర్ నెల 6 వ తేదీనాడు రావలసిన యూరియా సరుకును వారం ముందుగానే రాష్ట్రానికి సరఫరా చేసినందుకు కేంద్రానికి మంత్రి అచ్చెన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో త్వరితగతిన యూరియా రాష్ట్రానికి చేరుకుంటుందని అన్నారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ ( ఐ పి యల్) కంపెనీ ద్వారా ఈ ఎరువులను గంగవరం పోర్టులో దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగు పరిస్థితి, వాటి దశలను బట్టి యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు చేసుకుంటూ,ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు, తక్షణ పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే ,వ్యవసాయ అధికారుల పూర్తి పర్యవేక్షణలో రైతులకు యూరియా ను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీ రావుకు మంత్రి ఆదేశించారు. సెప్టెంబర్ నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్ కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు . రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ఖరీఫ్ సీజన్ కి యూరియా పుష్కలంగా లభిస్తుందని హామీ ఇచ్చారు . రైతులు వారి పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, వచ్చే రబీ సీజన్ కు ముందుస్తు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని రైతులను మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను ఇతర రాష్ట్రాలకు , పక్కదారి మళ్ళకుండా,అధిక ధరలకు అమ్మకుండా , నిఘా ఎన్ఫోర్స్మెంట్ ను మరింత కట్టుదిట్టం చేసి ,కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు . ప్రతి జిల్లాలో కలెక్టర్ , ఎస్పీల ఆధ్వర్యంలో వ్యవసాయ , పోలీసు ,విజిలెన్స్ ,రెవెన్యూ ,పరిశ్రమల అధికారులతో సంయుక్త టీమ్ లను ఏర్పరిచి తనిఖీలను చేస్తున్నామని తెలిపారు

## పండుగలాంటి వార్త.. త్వరలో జిల్లా కమిటీల ప్రకటన

-మొదటిపేజీ తరువాయి

విమర్శిస్తోందని చెప్పుకొచ్చారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని భరోసా కల్పించారు. అర్హులకు న్యాయం జరిగేలా పార్టీ యంత్రాంగం పని చేయాలని సూచించారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా ఇంటింటికీ వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎంతో చేస్తున్నామని... చేసింది చెప్పుకుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒకట్రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## దివ్యాంగుల పెన్షన్లు తొలగించం

-మొదటిపేజీ తరువాయి

రెండు తాగునీటి బోర్లు కూడా మంజూరు చేశామని వెల్లడించారు. మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్, అదనంగా మరో బీసీ హాస్టల్ ను కూడా నిర్మింబచోతున్నట్లు తెలిపారు. త్వరలో కందుకూరు పల్లి నుంచి చెనుకొండపల్లి రహదారి నిర్మించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి భూమి పూజ కూడా త్వరలో చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

## నేత్రదానం ద్వారా మరొకరికి కొత్త జీవితం”




**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 28 :** శ్రీవారి భక్తులు, ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదానం చేసి ఎంతో మందికి కొత్త జీవితాన్ని అందించాలని టిటిడి ఈఓ శ్రీ జె. శ్యామలారావు పిలుపునిచ్చారు. తిరుపతి అలిపిరి సమీపంలోని వేంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రిలో గురువారం నేత్రదాన కేంద్రాన్ని ప్రారంభించి, ఈ సందర్భంగా ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 9398358828ను విడుదల చేశారు.జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25 %-% సెప్టెంబరు 8 వరకు 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు శ్రీ వేంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రిలో జరుగుతున్నవి. ఈ సందర్భంగాప్రారంభించిన నేత్రదాన కేంద్రం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈఓ శ్యామల రావుమాట్లాడుతూ, “సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్” అనే సంస్కృత వాక్యాన్ని ఉదహరిస్తూ, శరీరంలోని అన్ని ఇంద్రియాలలో కంటికి ఉన్న ప్రాధాన్యత అత్యంత ఉత్కృష్టమైనది అన్నారు. 2019లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత ఆరు ఎకరాల విస్తీర్ణంలో తిరుపతి నగరంలో ఈ సుప్రసిద్ధ కంటి ఆసుపత్రి స్థాపించబడిందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం మన దేశంలో కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (కంటి మార్పిడి) కోసం కనీసం ఒక లక్ష కళ్ళు అవసరం ఉంటే, కేవలం 25 వేల కళ్ళే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం 11 లక్షలకు పైగా రోగులు కార్నియల్ ట్రాన్స్‌ప్లాంట్ కోసం ఎదురుచూస్తున్నారని, ఒక్కరి నేత్రదానం ద్వారానే ఇద్దరికి దృష్టి లభిస్తుందని చెప్పారు. అరవింద్ కంటి ఆసుపత్రిలో 80 శాతం కంటి సమస్యలకు అత్యల్ప ఖర్చుతో ఆధునిక వైద్యసేవలు అందిస్తున్నారని, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కృషిని అభినందించారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (%ఎదీూ%) అధ్యయనాలు కూడా అరవింద్ నేత్రాసుపత్రిని సామాజిక ఆరోగ్య సేవల్లో ఆదర్శంగా గుర్తించిందన్నారు. “డయల్ యువర్ ఈఓ” కార్యక్రమంలో ఒక భక్తుడు చేసిన సూచన మేరకు ఈ నేత్రదాన కేంద్రం ఇవాళ తిరుపతిలో ప్రారంభించడం జరిగిందని చెప్పారు. కంటి దానం ద్వారా 80% వరకు అంధత్వ సమస్యలను అధిగమించవచ్చని, అందుకొరకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రపంచ ప్రసిద్ధ హైందవ ధార్మిక సంస్థ అయిన టిటిడి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోందని, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాల్లో భక్తులు ముందుకు రావాలని ఈఓ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ముందుగా ఎస్వీ అరవింద్ ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ అశోక్ వర్ధన్ ఆసుపత్రి ప్రస్థానాన్ని వివరించారు. 2024లో 3.5 లక్షల అవుట్‌పేషెంట్లకు చికిత్స అందించి, 5 వేల శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. ప్రతి సంవత్సరం కేవలం 25 వేల కంటి దానాల ద్వారానే అవసరం తీరుతుందని, మరింత చైతన్యం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వీసీ మరియు డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి. కుమార్, అరవింద్ ఆసుపత్రి జీఎం కేశవకుమార్, డీఎంహెచ్ఓ మురళీకృష్ణ, తిరుపతి ఆఫ్థాల్మాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సురేంద్ర, టిటిడి ఎస్ఎంఓ డాక్టర్ కుసుమతో పాటు పలువురు వైద్యులు, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాగ్ లిఫ్టింగ్ దోపిడీ ముఠా అరెస్ట్

- 23 లక్షల విలువైన 242.5 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం...
- బస్సుల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి
- నలుగురు ముఠా సభ్యులను అరెస్టు
- గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్







**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 28** :అనంతపురం జిల్లాలో బ్యాగ్ లిఫ్టింగ్ దోపిడీలకు పాల్పడే ఉంటాను అరెస్ట్ చేయడం జరిగిందని అరెస్టు చేసిన వారి నుంచి 23 లక్షల రూపాయలు విలువైన బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నలుగురు ముఠా సభ్యులుగా ఏర్పడి దోపిడీలకు పాల్పడ్డారని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు అనంతపురం నగరంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ పి జగదీష్ అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ ఈ ముఠా బస్సుల్లో ప్రయాణించే వారిని టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడుతున్నదని బస్సుల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ సూచించారు

**అరెస్టయిన నిందితుల వివరాలు :**
ఆర్. సుమతి, వయస్సు 46 సం.లు, కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా. ఎస్. గీత, వయస్సు 37 సం.లు, కుప్పం పాత పేట, కుప్పం టౌన్, చిత్తూరు జిల్లాఎస్. రంజిత., వయస్సు 33 సం.లు, కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా ఎస్. బృంద.,వయస్సు 27 సం.లు, కుప్పం టౌన్, చిత్తూర్

**ముఠా నేపథ్యం :**
ప్రస్తుతం అరెస్టయిన నలుగురు అత్యంత సమీప బంధువులు... రక్త సంబంధీకులు. వీరిలో సుమతి ముఖ్యమై నిందితురాలు. వీరి ప్రధాన వృత్తి పూసలు, రోడ్ గోల్డ్ నగలు అమ్ముకోవడం. అయితే... ఈ వృత్తి వల్ల వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోకపోయేది కాదు. ఈనేపథ్యంలో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించారు. వీరంతా ముఠాగా ఏర్పడి బస్సుల్లో ప్రయాణీకులను ఏమార్చి బ్యాగులను లిఫ్టింగులకు పాల్పడటం ఎంచుకున్నారు.

**జిల్లాలో ఈ ముఠా పాల్పడిన నేరాలు** :ఏడాది కిందట ఈ నలుగురు కనేకల్లుకు వచ్చారు. కనేకల్ బస్టాండ్‌లో ఓ మహిళ ను గమనించారు. ఆమె తన లగేజ్ బ్యాగ్‌లో బంగారు నగల పెట్టెను జాగ్రత్తగా దాచడాన్ని చూసి, అదే బస్సులో ప్రయాణించారు. బస్సు రద్దీగా ఉన్న సమయంలో, వారు చాకచక్యంగా ఆమె బ్యాగ్ జిప్ తెరిచి అందులోని 70 గ్రాముల బంగారు లాంగ్ చైన్ మరియు 50 గ్రాముల బంగారు నెక్లెస్‌ను దొంగలించారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 12 లక్షలు. 23.08.2025 తేదీన...ఈ ముఠా కళ్యాణదుర్గం బస్టాండ్‌లో ఒంటరిగా ప్రయాణిస్తున్న ఓ మహిళను అనుసరించి, ఆమెతో పాటు బస్సు ఎక్కారు. బస్సు కనేకల్ క్రాస్‌కు చేరుకున్నప్పుడు, ఆమె దిగేందుకు ప్రయత్నించగా, వారు ఆమెను అడ్డుకుని బస్సు ముందుకు వెళ్లేలా చేశారు. నిర్మానుష్యమైన ప్రదేశంలో బస్సు దిగిన తర్వాత, నిందితురాలు బృంద కత్తి చూపించి బెదిరించింది. భయాందోళన చెందిన బాధితురాలు తన హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాల పెట్టెను వారికి ఇచ్చింది. ఈ ఘటనలో 107.5 గ్రాముల బంగారు ఆభరణాలు (లాంగ్ చైన్, గాజులు, డాలర్ చైన్, ఉంగరం, కమ్మలు) దోచుకున్నారు. ఈ సొత్తు విలువ సుమారు రూ. 11 లక్షలు.

**అరెస్టు :**
బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లిఫ్టింగులకు/దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు, బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్ మరియు పిఎస్ఐ నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. రాయదుర్గం రూరల్ సి.ఐ కు రాబడిన పక్కా సమాచారంతో కనేకల్లు మండలం యర్రగుంట క్రాస్ వద్ద ఈ ముఠాను ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసింది. ప్రశంస : బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లిఫ్టింగ్ , దోపిడీలకు పాల్పడిన ముఠాను చాకచక్యంగా పట్టుకున్న రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్ మరియు పిఎస్ఐ నారాయణరెడ్డి లను మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రశంసించారు.

**బస్సుల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండండి – జిల్లా ఎస్పీ**
బస్సుల్లో ప్రయాణించేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారు విజ్ఞప్తి చేశారు. సాటి ప్రయాణికుల్లా నమ్మిస్తూ ఏమరుపాటుగా ఉన్నప్పుడు విలువైన ఆభరణాలు, నగదు దోచుకునే ముఠాలు ఉన్నాయి. ప్రయాణంలో విలువైన ఆభరణాలు, నగదు తీసికెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులెవర్నైనా తోడుగా వెంటబెట్టకెళ్లడం బాగుంటుందన్నారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి. మాటలు కలుపుతూ బ్యాగుల్లో దాచిన బంగారు, నగదు ఎత్తుకెళ్లే అవకాశముంటుంది. అనుమానితులు ఎవరైనా అగుపిస్తే వెంటనే డయల్ 100/112 లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ప జగదీష్ విజ్ఞప్తి చేశారు.

## వైద్య సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




**రాప్తాడు, అంకుశం న్యూస్ ఆగస్టు 28:** ప్రభుత్వ వైద్య సిబ్బందిపై దాడి చేయడంతోపాటు ఆసుపత్రిలోని పరికరాలను ధ్వంసం చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాప్తాడు పి.హెచ్. సి. సిబ్బంది డిమాండ్ చేశారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఘటనపై రాప్తాడు ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఎదుట ఏపీ ఎన్జీవో నగర కార్యదర్శి, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ ఆసుపత్రిలోకి చొచ్చుకొని వచ్చి రెండు వర్గాలుగా కొట్టుకుని ఆసుపత్రి ఆవరణలో అడ్డొచ్చిన వైద్య సిబ్బందిపై దాడి, ఒక స్టాఫ్ నర్స్ ను చెయ్యి విరిగేలా కొట్టడం , ఎంఎన్ఓ, మహిళా వైద్యురాలను తోసేయడంతో గాయపడ్డారన్నారు. దుండగులు ఎవరైనా కూడా ఇలా ప్రభుత్వ భవనాల్లోకి రావడం దురదృష్టకరమని, అందుకు గల కారణాలపై విచారించి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నరసింహారావు, ఫార్మసిస్ట్ మూర్తి, స్టాఫ్ నర్స్ లక్ష్మి సీనియర్ అసిస్టెంట్ అరుణ, ఎఫ్ఎన్ఓ దేవయాని, రాజేశ్వరమ్మ, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన సిద్ధి గణపతి కి పూజలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 28:** ధర్మవరం నేసే పేటలో పుట్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన సిద్ధి గణపతి కి వినాయక చవితి పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో గిర్రాజు హరి, కె. రమణ,తరుణ్, నాని ఓమ్ కార్, రాధా కృష్ణ, మరియూ శ్రీ బాల వినాయక యూత్, బృందం,తదితరులు పాల్గొని జై జై వినాయక అంటూ నినాదాలు చేశారు.

## దివ్యాంగులపై దయ చూపండి - పిసిసి అన్వర్



**పోరుమామిళ్ల, ఆగస్ట్ 28(అంకుశం పత్రిక):** కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులపై కనికరంలేదని వారి పొట్ట కొట్టాలని చూస్తోందని పిసిసి ప్రతినిధి అన్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపాల్సింది పోయి చీకటి నింపడం దుర్మార్గం అని అన్నారు. పట్టణంలోని బేస్తవీధిలో వెరిఫికేషన్ పేరుతో పెన్షన్ కోల్పోయిన కనుమర్లపూటి నాగరాజు అనే దివ్యాంగుని ఇంటికి వెళ్లి పరిశీలించి, నాగరాజు లాంటి అర్హులైన దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం దారుణం అన్నారు. అనర్హత పేరుతో 20 ఏళ్ల నుంచి పెన్షన్ పై బ్రతుకుతున్న వారికి సైతం రద్దు చేయాలని చూడటం సిగ్గుచేటని అన్నారు. వికలాంగుల ముసుగులో దొంగ సర్టిఫికెట్లు పెట్టి అక్రమంగా పెన్షన్లు తీసుకుంటున్న వారిపై, వారికి ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలా కాకుండా రీవెరిఫికేషన్ పేరుతో అర్హులను సైతం అనర్హులుగా పరిగణించడం మంచి పద్ధతి కాదని అన్నారు. అనర్హులుగా గుర్తించిన జాబితాపై మళ్ళీ రీవెరిఫికేషన్ చేసి అర్హులకు న్యాయం చేసి తిరిగి పెన్షన్లు పునరుద్ధరించాలని అన్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## డిగ్రీ అడ్మిషన్ల గడువు పెంపు



**పోరుమామిళ్ల, ఆగస్ట్ 28 (అంకుశం పత్రిక):** 2025-26 విద్యా సంవత్సరానికి గాను పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల గడువు తేదీని సెప్టెంబర్ నెల ఒకటవ తారీఖు వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ తెలిపారు. పిఎం ఉష పథకంలో భాగంగా యాభై కొత్త కంప్యూటర్లు కళాశాలకు వచ్చాయని వాటి ద్వారా కంప్యూటర్ ల్యాబ్ అధునాతన సౌకర్యాలతో విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అలాగే ఐదు కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మించబడుతున్న పన్నెండు అధునాతన డిజిటల్ తరగతి భవనాలు విద్యార్థులకు ఈ సంవత్సరం నుండే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. పోరుమామిళ్ల పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

## డాక్టర్ బి. అరుణ సేవలు ప్రశంసనీయం :

ఘనంగా సత్కరించిన డాక్టర్ నల్లాని రాజేశ్వరి



**అంకుశం న్యూస్అనంతపురము, ఆగష్టు 28 :** స్నేహలత ఆసుపత్రుల అధినేత, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బి. అరుణ సేవలు ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వ 'రాజ్యమహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ నల్లాని రాజేశ్వరి అన్నారు. జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో మూడు దశాబ్దాలకు పైగా విశేష సేవలందిస్తున్న డా. అరుణను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లాని మాట్లాడుతూ, స్నేహలత ఆసుపత్రిలో పుట్టిన తన కుమార్తె డాక్టర్ గొర్తి నిఖిత, ఇదే ఆసుపత్రిలో కొంతకాలం వైద్యురాలిగా పనిచేయడం గర్వకారణమన్నారు. వైద్య నిపుణురాలిగా సామాజిక బాధ్యతతో సేవలందిస్తూ డాక్టర్ అరుణ ఎందరికో స్ఫూర్తిదాతగా నిలిచారని కొనియాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రోగులను రక్షించడంలో మానవతా దృక్పథంతో సేవలు అందించడంలో వారి కృషి ప్రశంసించదగిందన్నారు. అనేక సందర్భాలలో, ముఖ్యంగా అవసరమైన వారికి ఇక్కడ వైద్యులు అందించే సేవలు ఎంతో గొప్పవన్నారు. . పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో కూడా విశిష్ట పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య విద్యను అందించడం ద్వారా, ఆరోగ్య శిబిరాల ద్వారా సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారనీ డాక్టర్ నల్లాని రాజేశ్వరి పేర్కొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 28:** విజయవాడ లో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా శ్రీ దుర్గమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.


## కంప్యూటర్ ప్రింటర్ కోసం ఆర్థిక సహాయం!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 28:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు కంప్యూటర్ ప్రింటర్ అవసరం కాగా దానికి అయ్యే ఖర్చు నగదు రూ 12 వేలు నగదు సహాయం ధర్మవరం దివ్య ధర్మ పిరమిడ్ కేంద్రం అధినేత ఎమ్. వెంకటస్వామి దంపతులు గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎమ్. వనిత వాణి కి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫిజిక్స్ లెక్చరర్ ప్రభాకర్, ఎకనామిక్స్ లెక్చరర్ రామాంజనేయులు రెడ్డి విక్రమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి ఇంటూరి సరోజమ్మ కు ఘనంగా నివాళులు

అనాధ ఆశ్రమం లో అన్నదానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 28:** ధర్మవరం మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఇంటూరి నారాయణ రెడ్డి సతీమణి శ్రీమతి ఇంటూరి సరోజమ్మ వర్ధంతి సందర్భంగా పలువురు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఇంటూరి పురుషోత్తం రెడ్డి ఇ. ఉమాదేవి, ఇ. సాయి యస్వంత్ ఇ. మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్, పరిటాల రవి కాంస్య విగ్రహాల ఆవిష్కరణ

- ఈనెల 30న పెనుగొండలో పరిటాల రవి విగ్రహావిష్కరణ
- పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ఆహ్వానం



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 28:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలో ఈనెల 29వ తేదీన పరిటాల రవి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అదే రోజు పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిభిరం, వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. పరిటాల రవి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పరిటాల అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆరాధ్య దైవమైన ఎన్టీఆర్, అనంతపురం జిల్లా ప్రజల అభిమాన నాయకుడు పరిటాల రవీంద్ర విగ్రహాలు ఏర్పాటు చేయాలని చాలా రోజుల నుంచి కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారని... ఈ నేపథ్యంలోనే ఈ విగ్రహాల ఏర్పాటు జరుగుతోందన్నారు. పరిటాల రవి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని... ప్రతి ఒక్కరూ తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు పెనుకొండలో 30వ తేదీన పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ చేస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే సునీతను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 30వ తేదీ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటాపురం గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే సునీతకు ఆహ్వాన పత్రిక అందజేశారు. పరిటాల రవి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితకు పరిటాల సునీత, శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు....

## పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి -సిపిఐ




**.పోరుమామిళ్ల,ఆగస్ట్ 28(అంకుశం పత్రిక):** పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ నిరసన తెలిపి సర్పంచ్, ఈవోలకు వినతి పత్రం అందచేశారు. సర్పంచ్ కు, ఈఓ కు కార్మికులతో పని చేయించుకోవడంలో వున్న శ్రద్ధ జీతాలు ఇవ్వడంలో లేదని అన్నారు. కార్మికులకు భద్రత లేదని పిఎఫ్, ఈఎస్ఐ, కల్పించలేకపోతున్నారని, పనికి తగిన వేతనం ఇవ్వకపోవడం దారుణం అన్నారు. కార్మికుల న్యాయమైన కోర్కె లను తీర్చడంలో మేజర్ పంచాయితీ పూర్తిగా విఫలమయ్యిందని అన్నారు. వెంటనే సిబ్బందికి నాలుగు నెలలు, స్వచ్ఛభారత్ కార్మికులకు 11 నెలలు, వాటర్ సిబ్బందికి 11 నెలలు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని లేనిపక్షంలో కార్మికులంతా విధులు బహిష్కరించి దీక్షలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కేశవ, ఏఐటీయూసీ సఫా, పీరయ్య, పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి నాగేష్, అధ్యక్షులు ఆంథోనీ, బాలయ్య, ఓబులమ్మ, నాగరాజు, రాయలమ్మ, చంటి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలపై మరో ఉద్యమం


**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 28:** వామపక్షాలు .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కదిలించిన విద్యుత్ ఉద్యమానికి ఈ రోజుకి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఆగస్టు 28 2000 సంవత్సరం బారికేడ్లు ఫెన్సింగ్ చేదించుకుంటూ ముందుకు ఊరుకుతున్న ఉద్యమకారులపై బాష్పవాయు గోళాలు తూటాలకు ముగ్గురు యువ కిశోరాలు నేలకొరిగిన వీరుల దినము గా ఈరోజు చరిత్రలో నిలిచిపోయిందని వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఆగస్టు 28 వామపక్ష పార్టీల పిలుపుమేరకు అమర వీరుల స్ఫూర్తితో ప్రతిజ్ఞ దినంగా , విద్యుత్తు పోరాట వేదిక పిలుపులను జయప్రదం చేయాలని ఈరోజు టవర్ క్లాక్ దగ్గర ఐదు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగినది. ముందుగా అమరవీరులకు నివాళిగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాగరాజు, సిపిఐ ఎంఎల్ చంద్రశేఖర్, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణలకు, ప్రపంచ బ్యాంకుకు ప్రయోగశాలగా ఆంధ్రప్రదేశ్ ను చేయాలని ప్రపంచ బ్యాంకుకు జీతగానిగా వ్యవహరిస్తున్న చంద్రబాబు నాయుడు నిరంకుశ విధానాలను వామపక్ష పార్టీలు, ఆనాటి ప్రతిపక్ష కాంగ్రెస్ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని 100 రోజులపాటు వివిధ రూపాలలో ఆందోళనలు చేసి చివరిగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హైదరాబాదులో ధర్నాకు పిలుపు ఇవ్వగా బషీర్బాగ్ వద్ద దుర్మార్గంగా వ్యవహరించి గుర్రాలతో తొక్కించి, బాష్పవాయు గోళాలు ఉపయోగించి, ఎప్పుడూ లేని విధంగా ముళ్ళకంచెలను వేసి తుపాకులతో కాల్చడం



జరిగిందని , ముగ్గురు యువకిశోరాలు చనిపోవడం, అనేకమంది గాయాలు కావడం జరిగిందని తెలిపారు. అప్పటినుండి 2020 దాకా ఏ ప్రభుత్వం కూడా విద్యుత్ ఛార్జీలను పెంచడానికి కానీ, రైతులకు ఉచితంగా ఇస్తున్న కరెంటును తీసివేయడానికి కానీ పాలకులు సాహసం చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ వి నాయుడు, వెంకటనారాయణ ,ప్రకాష్, గోపాల్, మసూద్, వలీ, ఇర్ఫాన్, జీవ ,రాజు , ఎర్రి స్వామి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, రాజారెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, రమణయ్య, కృష్ణుడు, బంగారు భాష యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు ఇట్లు రామిరెడ్డి సిపిఎం పార్టీ నగర్ కార్యదర్శి

## పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం గా ఉండాలి

**- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**





**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 28 :**అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పకడ్బందీ- ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ చేసేందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి శైలజ, ఎల్డిఎం, జడ్పి సిఈఓ, డిఎస్ఓ, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఏపిఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో గౌరవంగా పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సన్నద్ధతపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ దుర్వినియోగం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. దీర్ఘకాలిక సెలవులో వెళ్లిపోయిన సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు.

## "ప్రజల కష్టాన్ని తీర్చడమే మా కర్తవ్యం" -సీఎం రిలీఫ్ ఫండ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అందజేత...

**అంకుశం న్యూస్ ధర్మవరం, ఆగస్టు 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ గురువారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 58 మంది లబ్ధిదారులకు రూ.55 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోంది. గత 14 నెలలలో ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు ఎల్ఓసిల ద్వారా ఇప్పటికే ?3.96 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. ఇవాళ్టి పంపిణీ అయిన ?55 లక్షలు కలిపి ఇప్పటి వరకు మొత్తం ?4.51 కోట్లు లబ్ధిదారుల ఆరోగ్య సంరక్షణ కోసం అందించాం. ఇది మా బాధ్యత మాత్రమే కాదు, ప్రజల పట్ల మా అంకితభావానికి నిదర్శనం కూడా. అభివృద్ధి పనుల గురించి మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ ద్వారా ముదిగుబ్బ, బత్తలపల్లి మండలాల పరిధిలోని 17 చెరువులకు నీరు అందించే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. అదనంగా, ఇంకా పలు గ్రామాలను గుర్తించి వాటిలోని చెరువులను కూడా నింపే విధంగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. దీనికి సంబంధించి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో మరియు సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు వివరించారు.



రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీటి కొరతను నివారించి, రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు పిలుపునిస్తూ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కృషి చేయాలి. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మీ పక్కనే ఉంది. కాబట్టి వ్యవసాయ పనుల్లో నిమగ్నమై, ఫ్యాక్షన్ భావజాలం నుంచి బయటపడుతూ మీ భవిష్యత్తును మరింత బలంగా నిర్మించుకోవాలి. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్,రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నగేష్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా శ్రీలక్ష్మి గణపతి స్వామి ఆలయంలో మహిళలు ప్రత్యేకంగా పూజలు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 28:** బిక్కవోలు శ్రీలక్ష్మి గణపతి స్వామి ఆలయంలో ఉదయం ఘనంగా పూజలు చేసి, ఎమ్మెల్యే వారు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జుత్తుక సూర్యకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల కోసం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, లక్షలాది మంది మహిళలకు ఊరటనిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు. మహిళలకు అన్ని రంగాల్లో గౌరవ స్థానం కల్పిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాం. ఆయన నాయకత్వంలో అనపర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు. అలాగే, స్థానిక మహిళలు మాట్లాడుతూ – "ఎమ్మెల్యే గారు ఎల్లప్పుడూ మా సమస్యలపై స్పందిస్తూ, పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మహిళలకు అవకాశాలు, గౌరవం కల్పించేలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. అలాంటి నాయకుడి పుట్టినరోజు జరుపుకోవడం మా అదృష్టం" అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బేరా వేణుమ్మ, సత్య గౌరి, వై చిన్నమ్మ, సత్యవతి చంద్రకాంతం, సత్యవేణి, సూర్యకుమారి తో పాటు ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం మంత్రి సవితమ్మ

**- కార్యకర్త కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5,32 ,000/- చెక్కు అందచేసిన మంత్రి సవితమ్మ .**

**- దాతల ద్వారా మరో 2, 25,000 రూపాయల నగదును అందచేసిన మంత్రి సవితమ్మ**





**అంకుశం ప్రతినిధిపెనుకొండ ఆగస్టు 28:** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా వారి కుటుంబాలకు అండగా ఉంటామని పార్టీ కోసం పనిచేసిన వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారునియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మంత్రి సవితమ్మ తెలిపారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చిన్న మంతురు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ వడ్డే వెంకటేష్ కుమారుడు సాయి కళ్యాణ్ బీటెక్ చదువుతున్నారు. తీవ్ర అనారోగ్య బారిన పడి ఆసుపత్రిలో చికిత్స కోసం దాదాపు 20 లక్షలకు పైగా ఖర్చు అయ్యింది. అనంతరం మరో శస్త్ర చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతుండటం సీఎం సహాయ నిధి నుంచి 5,32,000 రూపాయలు చెక్కును మంత్రి సవితమ్మ గారు మంజూరు చేపించారు. అదేవిధంగా మంత్రి సవితమ్మ గారితో పాటు దాతల ద్వారా 2,25,000 వేల రూపాయల నగదును బాధిత కుటుంబాలకు అందజేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవిత . ఈ కార్యక్రమంలో పలువురుకూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రత్యేక రక్షణ దళం కార్యాలయ భవనం కోసం స్థల పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్



**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 28 :** అనంతపురం జిల్లా- అనంతపురం గ్రామీణ మండలంలోని ఉప్పరపల్లి గ్రామం సర్వే నెంబర్ 19-8 లోని 2.50 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (Special Protection Force) కార్యాలయ ఆఫీస్ బిల్డింగ్ మరియు చిన్న శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదించిన భూమిని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలన చేశారు. గురువారం ఉప్పరపల్లి వద్ద ప్రతిపాదించిన సదరు భూమిని జెసి పరిశీలించి అన్ని వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాబ్జీ ప్రమాణం శ్రీకారనికి హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా వలవల బాబ్జి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాశ్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2019 ఎన్నికల ఓటమి తర్వాత తాడేపల్లిగూడెం పార్టీ భాధ్యతలు స్వీకరించి, ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూనాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచిన ప్రజానాయకుడు వలవలబాబ్జీ. తాడేపల్లిగూడెంలో అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలితీర్చిన అన్నదాత బాబ్జి.పార్టీ కోసం ఎల్లప్పుడూ శ్రమించినకృషీవలయుడు బాబ్జీ ని రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్గా నియమించడం చాలాసంతోషంగాఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో ఈరోజుప్రమాణస్వీకారం చేస్తున్న వలవల బాబ్జీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు. నా రాజకీయ జీవితంలో ప్రతి అడుగుకు బలం ఇచ్చింది తెలుగు దేశం పార్టీ కార్యకర్తలే అని నిత్యం స్మరించే నాయకుడు బాబ్జి. బాబ్జి పడ్డ కష్టాలు, పడిన త్యాగాలు, పార్టీ పట్ల చూపించిన అచంచలమైన విశ్వాసమే బాబ్జి గారిని ఈ స్థానంవరకుతీసుకువచ్చాయి.ఇప్పుడు మన కార్మిక కులానికి ఆశ్రయం, అండగా నిలబెట్టే ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంలో, నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను .అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులు వేగవంతంగా చేపట్టాలి

**- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 28 :**అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో- రీసర్వే పనులు వేగవంతంగా, పారదర్శకంగా, నిర్ణీత సమయంలో చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం రీసర్వే కార్యక్రమంలో భాగంగా అనంతపురం మండలం మనీలా గ్రామంలో గ్రామ సరిహద్దు రాయిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఇందులోభాగంగా మనీలా గ్రామ సరిహద్దు ఏ విధంగా నిర్ణయిస్తున్నారని అక్కడున్న రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకుని, సర్వే ఏ విధంగా జరుగుతుందో పరిశీలన చేశారు.లిఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకి సంబంధించి గ్రామ సర్వే టీమ్ లు ప్రతిరోజు సర్వే సంబంధిత పనులకు హాజరు కావాలని, లేనిచో సంబంధిత అధికారులపైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ రావు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.